విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 1 సెప్టెంబరు 2025 — 8 పేజీలు

స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: చింత కొమ్మ దిన్నె మండలంలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఆదివారం చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ ఆవరణలో అధునాతన వసతులతో నిర్మించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్‌ను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

..మిగతా 2లో

ఆశలన్నీ చంద్రన్నపైనే

- ఎన్నికల హామీలపై నియోజకవర్గ ప్రజల ఆశలు
- బాబు పర్యటనపై చిగురిస్తున్న ఆశలు

విశాలాంధ్ర-రాజంపేట: సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారిగా సోమవారం రాజంపేటకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాకపై నియోజకవర్గ ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ప్రతిపక్ష నాయకుడిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి నారా చంద్రబాబు నాయుడు రాజంపేటను జిల్లా

..మిగతా 2లో

సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాజంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1వ తేదీన రాజంపేట మండలం బోయనపల్లి గ్రామంలో పాల్గొనబోయే పేదల సేవ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఆదివారం రాజంపేట మండలంలోని బోయినపల్లి గ్రామంలో సీఎం ఏర్పాట్లకు సంబంధించి హెలీప్యాడ్, దోబీ ఘాట్, ఎన్టీఆర్ పింఛన్ లబ్ధిదారుల ఇండ్లు, ప్రజా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ భావన, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

..మిగతా 2లో

వైభవంగా వినాయకుని నిమజ్జనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పోరుమామిళ్ల, కాశి నాయన, కలసపాడు, బి కోడూరు మండలాలలోని గ్రామాలలో ప్రతిష్ఠించి విశేష పూజలు అందుకొని 5వ రోజు నిమజ్జనానికి ఊరేగింపుగా గణనాథులు బయలుదేరాయి. నిమజ్జన కార్యక్రమంలో పోలీసుల సూచనలతో కట్టుదిట్టమైన అంకలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. డప్పుల మోతలతో కుర్ర కారు కేరింతలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా నిమజ్జనానికి గణనాథులు బయలుదేరాయి. పోరుమామిళ్ల పట్టణ సమీపాన మలకత్తువ వద్ద పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు నిమజ్జన ఏర్పాట్లను చేయించారు. నిమజ్జన ప్రాంతంలో కట్టుదిట్టమైన పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి భద్రత ఏర్పాటుచేశారు. క్రేన్ సహాయంతో గణనాథుల నిమజ్జనా కార్యక్రమం ఏర్పాటు చేసిన అధికారులు. నిమజ్జనా కార్యక్రమాన్ని తిలకించేందుకు భారీగా ప్రజలు మహిళలు పిల్లలు తరలివచ్చారు.

రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా షేక్ ఉమైర్ సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష నివాస కార్యాలయం నందు గల్ఫ్ కన్వీనర్ మరియు కడప నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన షేక్ ఉమైర్ ని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష హాజరై, ఉమైర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చాక్లెట్ గౌస్, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య,కార్పొరేటర్ జిలాన్, నగర ఐటి విభాగం అధ్యక్షుడు నందలూరు ఫయాజ్, నాయకులు బయాజ్, బాబు, ఇబ్రహీం మియా, సలీం సాహెబ్, ఫారూఖ్ , అన్వర్, జహీర్ తదితరులు ఉన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదు లకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చు నన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

సభాభవన్‌లో పిజిఆర్ఎస్ నిర్వహణ

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు.

ఆశలన్నీ చంద్రన్న పైనే..

మొదటి పేజీ తరువాయి

కేంద్రం చేస్తానని, మదనపల్లికి తరలిపోయిన వైద్య కళాశాల తీసుకొస్తానని, పటిష్టంగా అన్నమయ్య డ్యాం పునర్నిర్మాణం చేస్తానని ఇచ్చిన హామీలపై నియోజకవర్గ ప్రజలు కొండంత ఆశలు పెట్టుకుని రాజంపేట పర్యటనలో చంద్రబాబు వీటిపై ఎలాంటి ప్రకటనలు చేస్తారోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దివంగత నేత పసుపులేటి బ్రహ్మయ్య రాజంపేట నుంచి చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రిగా 1994-99 మధ్య ఎన్నికై నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నాటి నుండి నేటి వరకు రాజంపేట అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మిగిలిపోయింది. బ్రిటిష్ వారి కాలం నాటి నుండి డివిజన్ కేంద్రంగా ఉన్న రాజంపేట అభివృద్ధిలో మాత్రం వెనకబడి ఉంది అనడంలో అతిశయోక్తి లేదు. ఇందులో పాలకుల తప్పిదం కూడా లేకపోలేదు. ప్రతి పార్లమెంటు కేంద్రాన్ని జిల్లా కేంద్రం చేస్తానన్న గత వైసిపి ప్రభుత్వం రాజంపేట అంశానికి వచ్చేసరికి నాలుక మడత పెట్టి జిల్లా కేంద్రాన్ని రాయచోటికి తరలించారు. రాజంపేటకు మంజూరైన వైద్య కళాశాలను రాజకీయ బలంతో మదనపల్లికి తరలించారు. జవాద్ తుఫాన్ కారణంగా ఆరు మండలాలకు సాగు, తాగునీరు అందించే అన్నమయ్య డ్యాం తెగిపోయి 40 పైచిలుకు ప్రాణ నష్టం తో పాటు గ్రామాలకు గ్రామాలే జలదిగ్బంధమై కోలుకోలేని ఆస్తి నష్టం జరిగినా.. బాధితులకు ఏడాదిలో పునరావాసం తో పాటు మెరుగైన జీవన ప్రమాణాలను ఏర్పాటు చేసి, అన్నమయ్య డ్యాం ముంపు గ్రామాల చుట్టూ దృఢమైన రక్షణ గోడ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన గత వైసిపి ప్రభుత్వం హామీలకే పరిమితమైంది. ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీలు అన్నమయ్య డ్యాం వరద బాధితులను ఆదుకుంటామని, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే డ్యాం పునర్నిర్మాణం గావిస్తామని, పంట నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు గతంలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా మాటలకే పరిమితమయ్యాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు రాజంపేట పర్యటన నియోజకవర్గ ప్రజలలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

నందలూరు లోకో షెడ్, ఆల్విన్ ఫ్యాక్టరీ..

బ్రిటిష్ వారి కాలం నుండి ఉన్న నందలూరు రైల్వే లోకో షెడ్ ను పునరుద్ధరించాలని, నందలూరుకు తిరిగి రైల్వేలో పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పించిన ఆల్విన్ ఫ్యాక్టరీ మూతపడడంతో తిరిగి ఆ స్థానంలో పరిశ్రమను స్థాపించి నంగులూరు మండలం అభివృద్ధికి దోహదపడాలని ప్రజలు కోరుతున్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి..

రాజంపేట పట్టణంలోని రైల్వే స్టేషన్ కు ఆవల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ఉండడంతో పాటు అనేక ప్రైవేట్ పాఠశాలలు, వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. ప్రతి నిత్యము వందలాదిమంది విద్యార్థులు ఫ్లై ఓవర్ పైనుంచి అటువైపుకు తిరిగి వెళ్లేందుకు ట్రాఫిక్ సమస్య కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫ్లై ఓవర్ కు ఆవతల ఉన్న వ్యాపారస్తులు సైతం ప్రతిరోజు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందుకు పరిష్కారంగా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలన్న రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. రైల్వే అండర్ బ్రిడ్జి సాధన సమితి సైతం ఇందుకోసం కొన్నేళ్లుగా పోరాటాలు సాగిస్తూనే ఉంది. ముఖ్యమంత్రి దీనిపై కూడా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

డివిజన్ కేంద్రంతోపాటు పార్లమెంట్ కేంద్రం అయినప్పటికీ రాజంపేట అభివృద్ధికి నోచుకోక పాలకుల ఆదరణ కోసం ఎదురుచూస్తోంది. చంద్రబాబు పర్యటన సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు రాజంపేట అభివృద్ధిపై కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. మరి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆకాంక్షల మేరకు రాజంపేట అభివృద్ధిపై ఏవైనా ప్రకటనలు చేస్తారా..., ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారా లేక తుంగలోకి తొక్కుతారా అన్నది నేటితో రాజంపేట భవితవ్యం తేలనుంది.

స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయండి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనలో భాగంగా నూతన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్‌ను రాష్ట్ర మంత్రిచే ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహక ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం సరఫరా చేస్తున్నామని ఇందులో భాగంగా.. సికె దిన్నె మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు భోజనాన్ని వండి సరఫరా చేసేందుకు సికె దిన్నె జెడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆటోమేషన్ సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణం జరిగిందని ఈ భవనం రాష్ట్ర మంత్రి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఏపిసి, డిఇఓలను ఆదేశించారు. మంత్రి పాల్గొనే సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ ప్రారంభోత్సవానికి అవసరమైన సదుపాయాలతో పాటు భద్రతా ఏర్పాట్లు కూడా పకడ్బందీగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట.. కడప ఆర్డీవో జాన్ ఇర్విన్,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎస్ఎస్ఏ, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా వేదిక నిర్మాణం, పాల్గొనే లబ్ధిదారుల కోసం కూర్చోవడానికి అవసరమైన సదుపాయాలు, త్రాగునీటి వసతి, శానిటేషన్, పార్కింగ్ సంబంధిత ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా అధికార బృందాలు సకాలంలో పనులను పూర్తి చేసారన్నారు. పర్యటనలో ముఖ్యమంత్రి స్వయంగా పలకరించబోయే రజక లబ్ధిదారుల జాబితా, వారికి అందించబోయే ప్రయోజనాలు, సౌకర్యాలు క్షుణ్ణంగా సమీక్షిస్తారన్నారు. సమావేశానికి హాజరయ్యే ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా వేదిక వద్దకు చేరుకునేలా ప్రత్యేక రవాణా సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వేదిక పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీసీ కెమెరాలు, క్షేత్ర స్థాయి భద్రతా బలగాలను విస్తృతంగా మోహరించారన్నారు. ప్రజల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక ప్రణాళిక చేపట్టామన్నారు. పర్యటనలో పాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తక్షణ సేవలు అందించేలా వైద్య బృందాలు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచామన్నారు. విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్, శానిటేషన్, రవాణా వంటి విభాగాలన్నీ ఒకే తాటిపై పనిచేస్తూ ఏర్పాట్లను విజయవంతంగా పూర్తి చేశారని కలెక్టర్ వివరించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పర్యటన సజావుగా సాగేందుకు అధికారులు అప్రమత్తంగా ఉంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు క్రమశిక్షణతో పాల్గొని ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కసిరెడ్డి గారి పల్లి గ్రామంలో గణపతి నిమజ్జనాలు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం వినాయక విగ్రహాలను నిమజ్జనాలు చేయడానికి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు నిర్వహించారు. మొదటిగా రామపురం మండలంలోని కసి రెడ్డి గారిపల్లి పల్లె సూర్యనారాయణపురం చెందిన గుజపనేని కిషోర్ ఆధ్వర్యంలో రూ.36వేలు పాట పాడి దక్కించుకున్నారు. అలాగే కొత్తపల్లి గ్రామానికి చెందిన బాలశెట్టి చంద్రమౌళి రూ.41వేలు రూపాయలు లడ్డు వేలంపాటలో దక్కించుకున్నారు. గువ్వలచెరువు హరిజనవాడలో లడ్డు వేలంపాటలో ఓబులేసు రూ 56 వేలు రూపాయలు పాటలు దక్కించుకున్నారు. కొత్తపల్లిలో చెరుకు వేలంపాటలో శ్రావణ్ రూ 8.500 రూపాయలు పాట పాడి దక్కించుకున్నారు. గ్రామంలోని శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో రేఖం నారాయణ ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట లో 40 రూపాయలు పాట పాడి ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు దక్కించుకున్నారు. ఉదయం నుంచి వినాయక విగ్రహాల వద్ద మహిళలు ప్రజలు పూజలు చేసి వినాయకుని కి ఊరేగింపుగా పుర వీధుల్లో భజ భజంత్రీల మధ్య ఊరేగిస్తూ భాన సెంచరీలతో కాలుస్తూ గ్రామ శివారులోనే చెరువుల్లో వినాయకుని నిమజ్జనాలు చేశారు. ఈ నిమజ్జనాల్లో గ్రామ కమిటీ సభ్యులు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తన కలంజ్యోతితో సాహితీ వెలుగునందించిన ‘శుభ్రజ్యోత్స్న’

విశాలాంధ్ర-కడప వైవీయూ: కవిగా, గేయ కర్తగా, నాటక రచయితగా బహుముఖీన సేవ లందించి తన కలంజ్యోతితో సాహితీ వెలు గునందించిన ప్రముఖ సాహితీవేత్త ‘శుభ్రజ్యోత్స్న ’(యెద్దల గంగయ్య) అని నాగిరెడ్డిపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎఫ్.ఎ.సి) గంగనపల్లె వెంకటరమణ అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న ‘నెలనెలా సీమ సాహిత్యం’ 146వ సదస్సులో భాగంగా ‘శుభ్రజ్యోత్స్న (యెద్దల గంగయ్య) జీవితం సాహిత్యం’ కార్యక్రమం ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో నిర్వహించారు. వెంకటరమణ తన ప్రసంగంలో శుభ్రజ్యోత్స్న అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలంలోని అనంతంపల్లెకు చెందిన యద్దల రామయ్య, చెంగమ్మ గార్లకు 01.07.1941న జన్మించారని, అనంతపల్లెలో, రాజంపేటలో విద్యాభ్యాసం పూర్తి చేసి, వృత్తిరీత్యా ఉపాధ్యాయులైన ఆయన రాజంపేటలో నివసిస్తూ వివిధ ప్రాంతాల్లో పనిచేసి పదవీ విరమణ చేశారన్నారు. శుభ్రజ్యోత్స్న ‘శ్రీరామ కథామృతం’, ‘తెలుగుబిడ్డ’ పేరుతో రచించిన శతక పద్యాలు, ‘శ్రీ అన్నమయ్య బాటలో వేంకటేశ్వరస్వామి పాటలు’ అనేవి ముద్రిత రచనలు కాగా మొదటి రెండు రచనలు నేడు అలభ్యంగా ఉన్నాయన్నారు. కార్యక్రమాన్ని డా. చింతకుంట శివారెడ్డి, డా. భూతపురి గోపాలకృష్ణశాస్త్రి సమన్వయం చేశారు. కార్యక్రమం అనంతరం వక్త గంగనపల్లె వెంకటరమణను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా. చింతకుంట శివారెడ్డి, డా. భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది, పాఠకులు కలసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శుభ్రజ్యోత్స్న కుమారుడు నందకిశోర్, రాజంపేట ఫ్యూచర్‌మైండ్ పాఠశాల అధ్యాపకులు, చెంచిరెడ్డి, పల్లె విజయ్ కుమార్, శ్యామసుందర్ రెడ్డి, రమణమూర్తి, వెంకట రమణ, విజయ కుమార్, సుబ్బరాయుడు, బాలరాజేశ్వర రెడ్డి, నల్లపరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20లక్షలు పలికిన వినాయకుడి లడ్డు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పంచాయతీ పరిధిలో సుమారు రూ.1.20లక్షలు వినాయకుడి లడ్డు పలికింది. పుల్లయ్యతోటలో రాచినేని యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి ప్రతిమను ఏర్పాటు చేశారు. నిమజ్జన వేడుకలలో భాగంగా ఆదివారం వినాయకుడి లడ్డు వేలంపాట పాడారు. వేలం పాటలు హొరాహొరీగా జరిగాయి. కాగా లడ్డు వేలం పాటలో పుల్లయ్య తోట కు చెందిన దయ్యం సుబ్బ లక్ష్మమ్మ, వారి కుమారుడు శ్రీనివాసులు రెడ్డి (అబ్బాస్)లు గణేశుడి లడ్డూను లక్ష ఇరవై వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. అలాగే స్వామివారి కలశం, స్వామివారి హుండీ వేలంపాట వేయగా కలశం ను రూ. 32000 వేలకు రాజా తోట కు చెందిన మురళి వేలంపాటలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో రాచినేని యూత్ పుల్లయ్య తోట సభ్యులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు. కాగా ఆదివారంతో వినాయకుడి నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపునిస్తాం : ఎమ్మెల్యే నల్లారి

విశాలాంధ్ర-కలికిరి : కూటమి పార్టీకోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక స్థాయిలో గుర్తించి సంఘాలు బలోపేతం, వారి అభివృద్ధికి కృషి చేసే విధంగా ముందు కెళుతున్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.అన్నమయ్య జిల్లా కలికిరి మండలం పత్తేఘడ పంచాయతీ కొటాల గ్రామానికి చెందిన వాసు నూరి చంద్రశేఖర్‌కు రాష్ట్ర జంగమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకం కావడంతో, కలికిరి పట్టణంలోని హేమాచారి కళ్యాణ మండపంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ అమర్నాథరెడ్డి కాలం నుండి కూడా నల్లారి కుటుంబానికి అండగా ఉంటూ, ప్రతి కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయడంతో పాటు, తమ సంగం కోసం కృషి చేస్తూ అండగా నిలిచారని, జంగమ సంఘానికి బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్ర జంగమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చేపట్టబోయే ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతి కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జంగమ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వినయ్ భూషణరావు, కలికిరి సింగల్ విండో అధ్యక్షులు నల్లారి చంద్రకుమార్ రెడ్డి,వాల్మీకిపురం మాజీ ఏఎంసీ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మధుబాబు రాంబాబు , మల్లయ్య, అశోక్ రెడ్డి, రాజయ్య,బాలయ్య శివశంకర్ చల్లయ్య పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డి విడుదల కోసం పూజలు

విశాలాంధ్ర- పీలేరు: అక్రమ మద్యం కేసులో అరెస్ట్ అయిన రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి బెయిల్ మంజూరై,విడుదల కావాలని కోరుతూ, సంబేపల్లి మండలంలోని శ్రీ నల్లవీర గంగమ్మ గుడి ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు,పూజలు చేశారు. ఆదివారం పత్తేగడ గ్రామ పంచాయతీ పరిధిలోగల కొటాల నుండి కలికిరి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాసునూరి వెంకటపతి, వాసునూరి మునెయ్య ల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి సంబేపల్లి మండలం శ్రీ నల్లవీర గంగమ్మ గుడి ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కుటుంబంపై పడ్డ మచ్చ తొలగాలని 101 టెంకాయలు కొట్టి అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వాసునూరి నాగరాజ, వాసునూరి వీరభద్రయ్య, వాసునూరి విజయ్ కుమార్,వాసునూరి శివయ్య, వాసునూరి శివశంకర్, వాసునూరి గణేష్, వాసునూరి మణి,వాసునూరు దినేష్, వాసునూరు శివ కుమార్, పర్వతం మునికృష్ణ, తణుకు తులసి, బొజ్జా సిద్దయ్య, సంకు విశ్వనాథ తదితరులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రంగు పడింది..ఉరకలేసిన ఉత్సాహం

చిందేసిన యువత.. కొనసాగిన నిమజ్జన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణములో ఐదో రోజు గణేష్ నిమజ్జనం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పర్వదిన పురస్కరించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో వినాయక ప్రతిమలకు పూజలు నిర్వహించిన అనంతరం ఆదివారం ఊరేగింపు నిర్వహించారు. చిన్నారుల నుండి పెద్దల వరకు గణేష్ శోభాయాత్రలో ఉల్లాసంగా పాల్గొన్నారు. ఉత్సవ వాతావరణంలో ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ చిందేశారు. యువతుల ప్రదర్శనలు ఈ వేడుకలకు మరింత ప్రత్యేకతను తెచ్చిపెట్టాయి. వీధులలో పండుగ వాతావరణం కనిపించింది. అంతా ఒకే తాటిపై భక్తి శ్రద్దలతో ఆనందోత్సవాలతో ఘననాథుడి నిమజ్జనంలో పాల్గొని వేడుకలను అత్యంత వైభవంగా మార్చారు. ఈ వేడుకలలో భాగంగా తొండూరు మండలం ఇనగలూరు తదితర ప్రాంతాలలో నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఏడాది పొడవునా ఆపదలను తొలగించాలని, సకల శుభాలు కలగాలని, సిరిసంపదలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆది దేవుడికి పూజలు చేశారు.

గణేష్ నిమజ్జనం రోజున స్నేహితుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర- పీలేరు: పుట్టిన ఊరు చిన్నప్పట్నుంచి విద్యాభ్యాసం అందరితో కలయిక ఒక స్థాయికి వచ్చిన తర్వాత వృత్తిపరంగా ఆయా దూర ప్రాంతాలలో స్థిర నివాసం ఏర్పరచుకోవడం సర్వసాధారణం. అయితే పీలేరులో పుట్టి వివిధ ప్రాంతాలలో వృత్తిపరంగా ఉన్నా కూడా పుట్టిన గడ్డను మరవకుండా గణేష్ నిమజ్జనం రోజున చిన్ననాటి స్నేహితుల అపూర్వ కలయిక సమ్మేళనం అయింది. ఇందులో భాగంగా బెంగళూరు నుండి రూపేష్, సుధీర్,చింతల నాగరాజా, పీలేరు జయచంద్ర, శిరీష్ (మదనపల్లి), వీళ్ళందరూ చిన్ననాటి మిత్రులు. పీలేరులో పుట్టి పెరిగిన వాళ్ళు. వీరు సంయుక్తంగా కలసి పట్టణంలోని శ్రీ కనకా పరమేశ్వరి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి గణేష్ నిమజ్జనం రోజున ఒకరినొకరు అలనాటి స్మృతులను స్మరించుకున్నారు. వీరికి చిన్ననాటి స్నేహితులు శ్రీనివాసులు, గౌస్ బాషా, సలీం, రమేష్, అమరనాథ్, గౌస్, జోహార్, స్వాగతం పలికారు. చిన్ననాటి స్నేహితుల కలయిక వల్ల అందరి ఆనందానికి హద్దులు దాటి పోయాయి.

పీలేరులో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం

కేరళ డ్రమ్ములతో దద్దరిల్లిన పీలేరు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరులో ఆదివారం అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం జరిగింది. తొలుత పీలేరులో ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం నెహ్రు వీధిలో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద స్థానిక ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన భారీ విగ్రహం తొలి పూజతో కార్యక్రమం మొదలయ్యింది. బళ్లారి డ్రమ్స్ కేరళ నృత్యాలు టీజే లతో హోరెత్తాయి. అలాగే గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులందరూ కలిసి సంయుక్తంగా గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ గణేష్ నిమజ్జనానికి ముందుకు సాగనంపారు.నాలుగు రోడ్ల కూడలి నుండి స్థానిక అయ్యప్ప నాయన చెరువు వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేసి గణేష్ నిమజ్జనాన్ని చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పీలేరు అర్బన్ సీఐ యుగంధర్, ఆధ్వర్యంలో ఎస్సై లోకేష్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బిజెపి నేత శశి భూషణ్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డికి ఘన సన్మానం లభించింది. రాష్ట్రస్థాయిలో ఆయన సేవలను వినియోగించుకునేందుకు అధిష్టానం ఆయనకు అధికార ప్రతినిధి బాధ్యతలను అప్పగించింది. ఈ నేపథ్యంలో సింహాద్రిపురం మండలం అగ్రహారం గ్రామంలో ఆదివారం బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, మండల అధ్యక్షుడు నవీన్, నాయకులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఉపేంద్ర,, అనిల్, వాజ్ పేయి,, అజయ్, వలి, శివకుమార్ లు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు పర్యాయాలు జిల్లా అధ్యక్షుడిగా, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం శశిభూషణ్ రెడ్డికి ఉందన్నారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్ర స్థాయిలో బిజెపి తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను కర్తవ్యంగా భావించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శశిభూషణంరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

వేంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో తీరిన దాహం.!

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో బోరు ఉన్నా సరిపడునీరు లేదు. అరకొర నీటితో గడపాలంటే కష్టంగా ఉంది. ఈ విషయాన్ని కళాశాల సిబ్బంది జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన రవికుమార్‌రెడ్డి మండల గ్రాంటు నిధులతో బోరు వేయిస్తామని హామీనిచ్చారు. దీంతో ఆదివారం 600 అడుగులు వేశారు. ఫలితంగా 2.5 ఇంచుల నీరు లభ్యమైంది. ఇక ఆ నీటితో తమ కష్టాలు తీరుతాయని అక్కడి సిబ్బంది, విద్యార్థులు తెలిపారు. నీటి సమస్యను తక్షణం పరిష్కరించిన రవికుమార్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

పేదప్రజల ఆరోగ్యం పట్ల సీఎం సహాయనిధి వరం లాంటిది-ఎమ్మెల్యేకిషోర్

విశాలాంధ్ర- పీలేరు: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదప్రజల పట్ల వరం లాంటిదని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ రకాల ప్రమాదాలు, అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్య శాలల్లో చికిత్స పొంది, ఎమ్మెల్యే సిఫారసు మేరకు ముఖ్య మంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకొన్న వారి కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు.అర్హులైన ఎనిమిది



మంది కుటుంబ సభ్యులకు 10.లక్షల 50.వేల 307 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.

ఆకట్టుకున్న కోలాటం

విశాలాంధ్ర-సింహాద్రిపురం: సింహాద్రిపురం పంచాయతీ పరిధిలో ఆదివారం ఏర్పాటు చేసిన కోలాటం ఆకట్టుకుంది. వినాయకుడి నిమజ్జనం పురస్కరించుకుని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా రంగులు చల్లుకుంటూ కేరింతలతో బాణా సంచా పేలుస్తూ నిమజ్జన వేడుకలు ముగిశాయి.

రూ.70వేలు పలికిన గణపతి లడ్డు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలో వినాయకుడి చేతిలోని లడ్డు (ప్రసాదం) రూ.70 వేలు పలికింది. గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు బూచుపల్లి గంగాధర్‌రెడ్డి లడ్డును దక్కించుకున్నారు. వినాయక చవితి పర్వదినం నేపథ్యంలో గ్రామంలో కొలువుదీరిన గణనాధుడి నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. గ్రామస్తులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి పార్వతి తనయుడు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొలువు తీర్చిన గణనాధులను మండల వ్యాప్తంగా పలు చోట్ల భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. తొలుత గణనాధుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జై బోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపులు చేపట్టారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ, రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ గంగ దరికి చేర్చారు. ఆయా కార్యక్రమాలలో యువత, చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో విగ్రహాలను జల వనరుల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఏర్పాటు చేశారు.

మానవతా స్వచ్ఛంద సంస్థకు ఫ్రీజర్ బాక్స్ వితరణ

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీ కురవపల్లెకు చెందిన విశ్రాంత అధ్యాపకులు స్వర్గీయ కసిరెడ్డి ఆనందరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి విమలమ్మ, కుమారుడు రఘువీరారెడ్డిలు ఆదివారం మానవతా నెల వారి సమావేశంలో దాదాపు లక్ష రూపాయలు విలువ గల విఐపి బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. బాక్స్ నిర్వహణకోసం పది వేల రూపాయలను సంస్థ కార్యవర్గ సభ్యులకు అందజేశారు. ఇందుకు కృతజ్ఞతగా సంస్థ సభ్యులు, దాత విమలమ్మను శాలువాతో, మానవతా డైరెక్టరీ, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. చైర్మన్ మిన్నంరెడ్డి గంగిరెడ్డి, కడప టౌన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్, రవీంద్రనాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు లక్ష్మయ్య నాయుడు, అమృనాయక్, నాగేశ్వరరావు, నరసింహ, గణపతినాయక్, భీమ్లా నాయక్, సుబ్రహ్మణ్యం, సభ్యులు పాల్గొన్నారు.

బాల్యంపై బ్యాగుల భారం

- చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- పుస్తకాల బరువు తగ్గాలంటున్న వైద్యులు
- అమలుకు నోచుకొని నో బ్యాగ్ డే

విద్యార్థుల బ్యాగులు చూస్తే పెద్దలకే భయం వేయడం ఖాయం. బరువేన బ్యాగులతో బడికి వెళ్ళే విద్యార్థులను చూస్తున్నాం. అవసరం ఉన్న లేకపోయినా వేలాది రూపాయలు వెచ్చించి కిలోల కొద్ది బరువులను విద్యార్థుల వీపునకు తగిలిస్తున్నారు. పుస్తకాల సంచులు మూతతో పిల్లల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పాఠశాల యజమానాలు వారి స్వార్థం కోసం టెస్ట్ పుస్తకాలు ,నోటు పుస్తకాలతో పాటు వర్క్ బుక్స్ పేరుతో పిల్లలపై పుస్తకాల భారం మోపుతున్నారు. తద్వారా చిన్నారులు విద్యార్థి దశ నుంచే నడుము నొప్పి, కండరాల బలహీనత మెడ, భుజాల నొప్పితో బాధపడుతున్నారు. ఇలా పలు రుగ్మతుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు పుస్తకాలు అంటగడుతున్నారు పుస్తకాల సంచులను మోస్తూ 60 శాతం బాలలు వెన్నునొప్పిని ఎదుర్కొంటుందని ఓ సర్వేలో తేలింది ముందు వెన్నునొప్పితో ప్రారంభమై ఆ తర్వాత గోనిగా మారుతుందని ఆ సమస్త ఆందోళన వ్యక్తం చేసింది. -విశాలాంధ్ర-సింహాద్రిపురం

బాల్యంపై బండరాలగా మారుతున్న బ్యాగులు చూస్తే పెద్దలకే భయం వేయడం కాయం అంతంత బరువులు వారు ఎలా మోస్తారు ఒక్కసారి తలుచుకుంటేనే భయం బాధ వేస్తుంది. హమాలి పని చేస్తున్నట్లు బరువైన స్కూల్ బ్యాగులతో బడికి వెళ్లే విద్యార్థులను చూస్తున్నాం. అవసరం ఉన్నా లేకపోయినా పుస్తకాలు సంచుల మోతతో పాటు పాఠశాలలో సరైన సదుపాయాలు లేక పిల్లలలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పోటీ చదువుల పేరిట అటు తల్లిదండ్రులు, ఇటు పాఠశాల యాజమాన్యాలు వారి స్వార్థం కోసం టెస్టు పుస్తకాలు నోటు పుస్తకాలతో పాటు వర్క్ బుక్స్ పేరుతో పిల్లలపై పుస్తకాల భారం మోపుతున్నారు తద్వారా చిన్నారులు విద్యార్థి దశ ను నుంచే నడుమునొప్పి , కండరాల బలహీనత, మెడ భుజాల నొప్పితో బాధపడుతున్నారు. బడి నుంచి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి నీరసపడిపోతున్నారు . ఇలా పలు రుగ్మతుల బారిన పడుతున్న ముఖ్యంగా ప్రవేట్ పాఠశాల నిర్వహకులు ఇష్టం వచ్చిన పుస్తకాలు అందగడుతున్నారు పుస్తకాల అధిక బరువుతో పిల్లల పాలిట శాపంగా మారింది .ఉదాహరణకు ఒకటవ

తరగతి విద్యార్థికి సుమారు మూడువేల రూపాయలు విలువచేసే పుస్తకలను ప్రవేట్ పాఠశాల యాజమాన్లు అంట గడుతున్నాయంటే పుస్తకాల మోత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. భారీ పుస్తకాల సంచులను మోస్తూ 60 శాతం బాలలు వెన్నునొప్పిని ఎదుర్కొంటున్నారని ఓ సర్వేలో తేలింది. ఏడు సంవత్సరాల నుంచి 13 ఏళ్లలోపు వయసు గల 25 మంది విద్యార్థులపై అసో చామ్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ నిజం వెలుగు చూసింది ముందు విననప్పుడు ప్రారంభమై ఆ తర్వాత గూనిగా మారుతుందని ఆ సమస్త ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రభుత్వం స్పందించేనా..?

నియోజకవర్గంలో సింహాద్రిపురం, వేముల, తొండూరు, లింగాల, వేంపల్లి, చక్రాయపేట మండలాల్లో ప్రభుత్వ, ప్రవేట్ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. సింహాద్రిపురం మండలంలో 38 ప్రభుత్వ పాఠశాలలు, ఐదు ప్రైవేట్ పాఠశాలలు, రెండు ప్రభుత్వ కాలేజీలు మొత్తం 3318 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పిల్లల వయసుకు మించి పుస్తకాల బరువు మోయకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా మానవ వనరుల అభివృద్ధి మంత్రి శాఖ 1993లో మాస్పాల్ కమిటీని నియమించింది. ఆ కమిటీ పిల్లల సామర్థ్యానికి మించి బరువులు మోయకూడదని నివేదిక ఇచ్చింది. దీనిపై 2006లో కేంద్ర చట్టం తీసుకువచ్చింది. పిల్లల బరువులో 10 శాతం బరువు ఉన్న పుస్తకాల కంటే ఎక్కువ మైకూడదని ఆదేశించింది. కానీ పాఠశాలలు ఇవేవీ పట్టించుకోవడం లేదు.

విద్యార్థులపై భారం తగ్గించాలి

పాఠశాలల వెళ్లిన ద్వారా దూరం పెరిగే అవకాశం ఉంది. ఇంత దూరం విద్యార్థుల పుస్తకాల బరువు మోయాలంటే ఇబ్బంది పరిస్థితి. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించేలా ఆయా పాఠశాలలో రాక్ ఏర్పాటు చేసి టెక్స్ బుక్స్ అన్ని పాఠశాలలను ఉంచుతూ హోంవర్క్ బుక్స్ మాత్రమే ఇంటికి తీసుకెళ్లాల చర్యలు చేపడితే విద్యార్థులకు కొంత భారాన్ని తగ్గించవచ్చు. దీంతోపాటు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల విద్యార్థులకు అవసరం లేకున్నా పుస్తకాలను తప్పనిసరిగా కొనాలని నిబంధనలను విధించి విక్రయిస్తున్నాయి. ప్రభుత్వం సూచించిన పుస్తకాలను పాఠశాలల్లో వినియోగించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.

బేబీ విద్య కమిటీ చైర్మన్, బలపనూరు

పిల్లల ఆరోగ్యంపై ప్రభావం

చిన్న వయసు పిల్లల ఎక్కువ బరువు మోస్తే వారి శరీరాకృతి దెబ్బతినే అవకాశం ఉంది. భుజాలు, మెడ, నడుము భాగాల్లో నొప్పి కలుగుతుంది. నీరసంగా అనిపిస్తుంది విసిపూ తలనొప్పి లాంటి సమస్యలు ఎదురవుతాయి పిల్లలకు పుస్తకాల తో పాటు మానసిక ఉండాల్సిన కలిగించిన విద్యాబోధన ఉండాలి. ఈ విషయంలో అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఉంది

డాక్టర్ ఖాజా మొహిద్దిన్, పులివెందుల

పది శాతం బరువు కన్నా ఎక్కువ బరువును మోస్తే పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది. దీనిపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఇంతేనా ఉంది.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటిని జిల్లా కేంద్రంగానే కొనసాగిస్తామని గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అఖిల పక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి, రాజంపేట కేంద్రాలను ప్రత్యేక జిల్లాలుగా ఏర్పాటు చేస్తామని అదేవిధంగా రాయచోటి జిల్లా కేంద్రాన్ని కొనసాగిస్తామని గత సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల ప్రచార బహిరంగ సభల్లో చంద్రబాబు నాయుడు గారు హామీలు ఇచ్చారని మళ్లీ జిల్లా పునర్విభజన కోసమని మంత్రివర్గ కమిటీని వేచారని దీనితో అన్నమయ్య జిల్లాలోని మూడు ప్రాంతాల ప్రజల్లో గందరగోళం నెలకొని ఉన్నదని, అన్నమయ్య జిల్లాలో నెలకొని ఉన్న ఈ పరిస్థితిపై ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసిన అవసరం ఉందని ఆదివారం రాయచోటి రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలోని అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద జరిగిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగే అర్హతలు అన్నీ ఉన్నాయని జిల్లా కేంద్రానికి కావలసిన భూములు గాని నేటి సౌకర్యం గాని రాయచోటికి పుష్కలంగా ఉన్నాయని రాయలసీమలో అత్యంత వెనుకబాటతనం ఉన్న మండలాలైన గాలివీడు, ఎన్ పి కుంట, పెద్దమండెం, చిన్నమండెం గుర్రంకొండ, కలకడ, కె.వి పల్లి సంబేపల్లి, సుండుపల్లి, వీరపల్లి రామాపురం, లక్కిరెడ్డిపల్లి చక్రాయపేట మండలాలకు రాయచోటి కేంద్రంగా ఉన్నదని సదరు వెనుకబడిన మండలాల అభివృద్ధి చేయడానికి రాయచోటి కేంద్రంగా జిల్లా కొనసాగాల్సిన అవసరం ఉందని అఖిలపక్ష

కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓ పి డి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు, బీసీ సంఘం నాయకులు విజయభాస్కర్, నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ విశ్వనాథ, రజక సంఘం నాయకులు రమేష్ శ్రీనివాసులు రమణ, వడ్డెర విద్యావంతుల వేదిక చంద్రశేఖర్, ఏపీటీఎఫ్ హరిబాబు కాంగ్రెస్ నాయకులు మహబూబ్ బాషా, భారత న్యాయవాదుల సంఘం నాయకులు ఆనంద్ కుమార్, చిన్నయ్య, హుమా యున్ భాష, బాస్ నాయకులు తాతయ్య జకరయ్య, నాగేశ్వరరావు, జనసేన నాయకులు రామ శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, జర్నలిస్ట్ సంఘం నాయకులు నాగయ్య రెడ్డెయ్య రాజు శ్రీరాములు అఖిలపక్ష కమిటీ నాయకులు మురళీమోహన్ రా జు, శ్రీనాథ్ రెడ్డి వెంకట్రామరాజు, ఎన్జీవో సంఘం నాయకుడు వెంకటేశ్వర రెడ్డి బీసీ నాయకులు జయరాం ఆనంద హుమయున్ భాష నాగముని ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వరరావు మహేష్ బద్రి సాధన కమిటీ నాయకులు శివారెడ్డి రామసుబ్బారెడ్డి రామాంజిల్ రెడ్డి భాస్కర్ రెడ్డి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న డీసీసీబి చైర్మన్

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్ పట్టణం తెలుగు గంగమెయిన్ రోడ్డులోఏర్పాటు చేసి ఉన్న గణేష్ విగ్రహాల మండపాలను ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యానారాయణ రెడ్డి,మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి నాయకులతో కలిసి ఆదివారం సందర్శించారు. బద్వేల్ పట్టణం తెలుగు గంగ మెయిన్ రోడ్ లో గణేష్ మండపాన్ని సందర్శించి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నాలను తొలగించి విజయపథంలో నడిపించే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అనంతరం గణేష్ గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి లడ్డు వేలం పాటలో రైల్వే కాంట్రాక్టర్ బీరం శ్రీనివాసులు రెడ్డి 1 లక్ష25, వేల రూపాయల కు కైవసం చేసుకున్నారు. గణనాథుని మేళ తాళాలు చెక్కభజన, భాజా భజంత్రీలతో కమిటీ సభ్యులు కోలాహలంగా నిర్వహించారు. అనంతరం విగ్నేశ్వరుని వీధి గుండానిమజ్జనానికి తరలించారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని తెలుగు గంగ మెయిన్ రోడ్డులో కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ముగ్గుల పోటీల్లో 25 మంది మహిళలు ఉత్సా హంగా పాల్గొన్నారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయుక్తమని కమిటీ సభ్యులు అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతులను అందజేశారు. సీనియర్ జర్నలిస్ట్ కుడమల చిన్నపరెడ్డి పెద్ద కుమారుడు కుడమల గోపికృష్ణారెడ్డి భార్య కుడమల వినతి ఫస్ట్ ప్రైజ్ 5 వేల రూపాయలు బహుమతి గెలుపొంది నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కుడమల చిన్నపరెడ్డి, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోవిల్ల సుబ్బారెడ్డి, గాజులపల్లి రామ్మోహన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మాచుపల్లి కృష్ణారెడ్డి, బోవిల్ల పెంచల్ రెడ్డి, ఎర్రు వేణు పాల్గొన్నారు.

రూ.లక్ష65వేలకు లడ్డూ వేలంపాట

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: తోట్లపల్లె శ్రీ ఆచలానంద ఆశ్రమంలో వెలసిన విగ్నేశ్వరస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న ప్రసాదం లడ్డు ఆశ్రమం మఠాధిపతులు శ్రీ వీరజానంద స్వాముల వారి ఆధ్వర్యంలో మహా ప్రసాదం లడ్డును వేలంపాట వేయడం జరిగింది.ఇందులో పెద్ద లడ్డు వేలం పాటలో 1,65000రూపాయలకు అదే గ్రామానికి చెందిన సర్పంచ్ కుమారుడు నరసింహరెడ్డి, ఉప సర్పంచ్ ఆర్.సి.ఎన్.ఆర్ కాంట్రాక్టర్ ఎత్తపు ఈశ్వర్ రెడ్డి,జి.వినోద్ (బి.మార్ట్

ప్రొప్రైటర్) నరసింహ రెడ్డి,ఏ.కిరణ్ కుమార్ రెడ్డి లు దక్కించుకున్నారు. అలాగే మహిళల లడ్డు 7500 రూపాయలకు కొత్తకోట అనూష లక్ష్మి, స్వప్నలు దక్కించుకోవడం జరిగింది.

ఉపాధ్యాయ నియామకాల సెలక్షన్ లిస్టును ప్రకటించాలి

- ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: డీఎస్సీ 2025 నియామకాల ఎంపిక సంబంధించి మెరిట్ లిస్ట్ వదిలిన ప్రభుత్వం సబ్జెక్టు వారీగా ఎంపిక అయిన ఉపాధ్యాయుల సెలక్షన్ లిస్ట్ ను ప్రకటించాలని ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడప జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా మెరిట్ లిస్టును వదిలిన ప్రభుత్వం వివిధ సబ్జెక్టులలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను మరియు వారి కేటగిరి వారిగా ఓపెన్ కేటగిరిలో వివిధ సబ్జెక్టుల కట్ ఆఫ్ మార్కులను ,రిజర్వేషన్ కేటగిరిలో ఎంపికైన ఉపాధ్యాయుల చివరి కటాఫ్ మార్కులను అదేవిధంగా స్పోర్ట్స్ ,వికలాంగుల విభాగంలో సెలక్షన్ అయిన ఉపాధ్యాయుల రోస్టర్‌ను ప్రకటించాలని ఆయన అన్నారు. అభ్యర్థి వ్యక్తిగత లాగిన్ లో కాల్ లెటర్స్ రావడం వల్ల ఏ సబ్జెక్టులో ఎంత మార్కుల వరకు ఓపెన్ కేటగిరీలో ఉద్యోగాలు వచ్చినాయి, తర్వాత రిజర్వేషన్ వర్గాలకు ఏ మార్పులు చివరి మార్కుగా ఉద్యోగం వచ్చినాయి అనే విషయం తెలియడం లేదు కావున విద్యాశాఖ అధికారులు తక్షణం స్పందించి అందరి ఉపాధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి అయినది కాబట్టి సెలక్షన్ లిస్ట్ కట్ ఆఫ్ మార్కులను జిల్లాల వారీగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్, వికలాంగులకు వేరువేరుగా ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ పాయింట్ కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 77, 47 ప్రకారము హారిజంటల్ పద్ధతిలో నియమాకాలు చేయడం వలన అనుమానాలకు తావు లేకుండా ఉపాధ్యాయ నియమాకాలకు సెలెక్ట్ అయిన అభ్యర్థుల సబ్జెక్టు వారిగా మరియు కేటగిరి వారీగా కట్ ఆఫ్ మార్కులను ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్ టి ఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నంద్యాల రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకటసుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి చంద్రశేఖర్, అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు జాన్, ఆలమూరు ప్రసాద్, శ్రీనివాసులు, రామ్మోహన్ రెడ్డి, ఎల్వి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం.. మహాదానం

- మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-వీరబల్లి: అన్నదానమే మహాదానమని మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం వినాయకుని నిమజ్జనం సందర్భంగా వెంకట సుబ్బారెడ్డి, కుటుంబ సభ్యులు వినాయకుని విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాలివీటి విజయభాస్కర్ రెడ్డి గాలివీటి వీరనాగిరెడ్డి లు పాల్గొని భోజనం వడ్డించారు అనంతరం వారికి విగ్రహం వద్ద పూలమాల శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం వినాయక విగ్రహ కమిటీ సభ్యులు సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక చవితి ఘనంగా తొమ్మిది రోజులపాటు నిర్వహించేవారుమని ఈ ఏడాది నాలుగు రోజుల పాటు నిర్వహించామని గ్రహణ సందర్భంగా నాలుగు రోజులు మాత్రమే నిర్వహించామని తెలిపారు. అదే విధంగా వినాయక చవితి సందర్భంగా ప్రతి ఏడాది పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామన్నారు ఇలాంటి కార్యక్రమాలకు అన్నదానం నిర్వహించడానికి దాతలు ఎంతో సహకరించాలని తెలిపారు అనంతరం విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన 15 కేజీల లడ్డు ప్రసాదం 80 వేల రూపాయలకు పంచాయతీ ఆఫీసులో పనిచేస్తున్న సురేంద్ర అనే అతను దక్కించుకున్నారు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద లడ్డు వేలం పాట 33 వేల రూపాయలకు రిటైర్డ్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ గుప్తా లెక్కించుకున్నారు అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళులర్పించాలి

- నియోజకవర్గ అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశే ఖర్‌రెడ్డి 16వ వర్ధంతి నివాళి కార్యక్రమాలను రేపు 2వ తేదీ మంగళవారం బద్వేల్ నియో జకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహిం చి ఆ మహానేతకు ఘన నివాళి అర్పించాలని వైయస్సార్ పార్టీ శ్రేణులకు, వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ నియోజ కవర్గ అదనపు సమన్వ యకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పోరుమామిళ్ల పట్టణంలోని ఆయన నివాసంలో ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వర్ధంతి సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, మండల కేంద్రాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వర్ణ యుగ పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద వర్గ ప్రజలు, మహిళలు సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని మననం చేసుకొని ఆ మహనీ యునికి ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు దివంగత మహానేత విగ్రహా నికి నివాళులు అర్పించాలని విగ్రహం లేని ప్రాంతంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించాలని ఈ సంద ర్భంగా వైయస్ఆర్సీపీ బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పార్టీ శ్రేణులకు తెలిపారు.

వినాయకుని లడ్డు వేలం పాట

విశాలాంధ్ర-వీరబల్లి: మండలంలోని పెద్దివీడు కొత్తపల్లిలో వినాయకుని నిమజ్జనం సందర్భంగా వినాయకుని లడ్డు వేలం పాట నిర్వహించగా తాటిగుట్ల వెంకటసుబ్బా రెడ్డి 1,36,000 ఒక లక్ష ముప్పైఆరువేలకు వేలం పాటలో దక్కించు కొన్నాడు, వినాయకుని కలిశెమ్ 5రకాల ఫ్రూట్స్ కుంకుమ కలిపి వేలం పాటలో తాటి గుట్ల రెడ్డిప్రతాప్ రెడ్డి 34000 ముప్పైనాలుగు వేలకు దక్కించు కొన్నాడు. వెరీరువురిని వినాయక విగ్రహకమిటీ నిర్వకులు, ప్రజలు దేవాలయసంప్రదాయలతో వారియింటి వద్దకు వదిలి వీడొక్కలు పలికినారు. అనంతరం కొత్తపల్లి వినాయకుని లడ్డు వేలం పాట 1,70,000 వేలు దక్కించుకున్నారు.

టిడిపి ఆవిర్భావం నుంచి పని చేస్తున్న కార్యకర్తలకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలకు నాయకులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రం అందజేసి వివరించారు. కుప్పంలో హంద్రీ నీవా కాలువ వద్ద జలహారతి ఇచ్చి కృష్ణమ్మ కు సారే సమర్పించడానికి వచ్చిన ముఖ్యమంత్రి పర్యటనలో కలిశారు. నియోజకవర్గంలోని పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి కార్యకర్తలకు నాయకులకు న్యాయం చేయాలని కోరారు.అందరికి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు.

విలువలు కలిగిన వ్యక్తుల సమూహమే మానవత

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: విలువలు కలిగిన వ్యక్తుల సమూహమే మానవత అని మానవత ఛైర్మెన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం, కేంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్, అధ్యక్షులు టి. ఉమాపతి రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నలంద విద్యానికేతన్ పాఠశాలలో మానవత నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవత సేవా సంస్థ యొక్క అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా నైతిక విలువలపై పాఠశాలల్లో చేస్తున్న అవగాహన కార్యక్రమాలు, కష్టంలో ఉన్నవారిని ఆదుకోవడం, ఉత్తమ ప్రమాణాలు సాధిస్తూ ఆర్థికంగా వెనుక బడిన వారిని ఆదుకోవడం లాంటి సేవలు ఎన్నో చేస్తూ ఒక మంచి సమాజం కోసం పాటుపడుతున్న సంస్థ మానవత సంస్థ అని కొనియాడారు. అనంతరం జిల్లా కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ గవర్నింగ్ బాడీ సభ్యులు, మండల సభ్యులు అందరూ చిత్తశుద్ధితో సెప్టెంబర్ మొదటి వారం లోపల సభ్యత్వాలు పూర్తిచేసి సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పక్కీరయ్య, కార్యదర్శి వీరనాగిరెడ్డి, మానవత సభ్యులు కృష్ణచైతన్యారెడ్డి, రాముడు, భాస్కర్, ఆంజనేయులు, రామాంజనేయులు, కృష్ణ, కొండయ్య, శ్రీరాములు, పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్యచారి అన్నారు. ఆదివారం ఉభయ దాతలు లేక అమ్మవారి భక్తులచే రథోత్సవంను నిర్వహించాము, దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ పూజారి,మిథున్ పూజారి, సిబ్బంది చిన్న సుబ్బారాయుడు, శ్రీనివాసులు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయప్రదం చేశారు.

రూ.40500 పలికిన వినాయకుని లడ్డు

విశాలాంధ్ర-వల్లూరు: గణేష్ నవరాత్రుల్లో భాగంగా వల్లూరు మండలంలోని సి కొత్తపల్లి గ్రామంలో గణేష్ విగ్రహం ఏర్పాటు చేశారు. గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఆదివారం లడ్డు వేలం పాట జరిగింది. ఇక్కడ ఏర్పాటు చేసిన లడ్డును దక్కించుకునేందుకు సకల శోబ్యాగ్గాలు లభిస్తాయి అన్న విశ్వాసంతో లడ్డును దక్కించుకునేందుకు స్థానికులు పోటీపడ్డారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన చిలుమూరు అశోక్ కుమార్ రెడ్డి రూ.40500 వేలంలో హెచ్చు పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ స్థానికులు వారికి అభినందనలు తెలిపారు. అట్టహాసంగా మేళ తాళాలతో ఊరేగింపుగా అశోక్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను లడ్డును ఇంటికి తీసుకెళ్లారు.

భారీ ధర పలికిన వినాయకుని లడ్డు

విశాలాంధ్ర-రాజంపేట: మండల కేంద్రంలోని మదన గోపాలపురం, ఇసుకపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా వినాయక లడ్డూ వేలం పాట గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లడ్డూ వేలం ఉత్కంఠభరితంగా సాగింది. ఒకరు కంటే ఒకరు ఎక్కువ ధర పలుకుతూ పోటాపోటీగా సాగిన ఈ వేలం చివరకు గాది రమణయ్య కుటుంబం 91వేల రూపాయల అత్యధిక ధర పలికి లడ్డూను సొంతం చేసుకున్నారు. దీంతో గ్రామ ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తూ, రమణయ్య కుటుంబానికి అభినందనలు తెలియజేశారు.గ్రామస్తులందరూ లడ్డూ పై ఆసక్తిగా కన్నేసి ఉండగా, చివరి క్షణాల్లో పోటీ మరింత రసవత్తరంగా మారింది. ఈ సాంప్రదాయ లడ్డూ వేలం వినాయకుడికి భక్తి, ఆరాధనలతో పాటు గ్రామ ఐక్యతను ప్రతిబింబించేలా సాగిందని పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గాది రమేష్ బాబు, గాది సుబ్బరాయుడు, గాది భాస్కర్, గాది బాలకృష్ణ, పోతుగారి సాయి, శంకర్, కుర్ర శివ కుర రమణ కుర్ర సురేష్ కుర్ర వెంకటేష్, కుర్ర యశ్వంత్, కుర్ర సూర్య, కుర్ర సుబ్బరాయుడు, కుర్ర సుదర్శన్, సురేంద్ర, కుర్ర విష్ణు సునీల్ అండ్ ఫ్యామిలీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణనాధుడి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

విశాలాంధ్ర-అట్లూరు: ప్రశాంత వాతావరణంలో గణ నాధుడి ఉత్సవాలను నిర్వహించు కోవాలని బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేశా రు. ఆదివారం పోరుమామిళ్ల గ్రామం తంబా వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ కమిటీ ఆహ్వానం మేరకు విగ్నేశ్వర స్వామిని సతీ సమేతంగా దర్శించుకుని గణనాధుని పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ అష్టైశ్వర్యాలను కలిగించే వైరంతో విరోధ భావంతో కాకుండా విగ్రహ పరిధిలో ఉండే అందరూ కలిసిమెలిసి దైవిక భావంతో జరుపుకోవాలని అన్నారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డిని సతీమణి రామలక్ష్మి దేవిని పూలమాల దృశ్యాలువతో ఘనంగా ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించారు. నల్లేరు విశ్వనాథ రెడ్డి వెంట పోరుమామిళ్ల టౌన్ వైకాపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బద్వేల్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణంలోని నెల్లూరు రోడ్, వైయస్సార్ సర్కిల్లో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి విగ్రహానికి ఐదు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన మహా శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలంపాటతో పాటు చెరుకు గడలు, కలసపు చెంబు, కుంకుమ భరణి, హుండీ, నోట్ల దండలు వంటి పలు వస్తువులపై వేలం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కమిటీ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో ఘనంగా గణేష్ వేడుకలు

విశాలాంధ్ర - బి.కొత్తకోట : వినాయక చవితి వేడుకల్లో భాగంగా నాలుగో రోజు అయిన ఆదివారం పట్టణంలో గణపతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పండగ రోజు ఘనంగా పూజలు అందుకున్న గణనాథులు పట్టణంలోని వివిధ ప్రాంతాల లలో ఏర్పాటుచేసిన గణనాథులు పురవీధులు గుండా ఊరేగిస్తూ నిమ్మిజ్జనానికి తరలించారు. డోలు మేళాలతో భాజా భజంత్రీలతో కోలాటలతో భక్తిని చాటుకున్నారు. జై బోలో గణేష్ మహారాజ్ అంటూ నినాదాలు చేసుకుంటూ రంగులు చల్లుకుంటూ డాన్స్ లతో పిల్లలు పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని తో కలిసి నిమజ్జన ప్రాంతానికి చేరుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమం రాత్రి ఎనిమిది గంటలకు వరకు కొనసాగింది ఈ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ గోపాల్ రెడ్డి తన సిబ్బందితో కలిసిబందోబస్తు ఏర్పాటు చేశారు.

పిచ్చి కుక్కల స్వైర విహారం- ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కమలమ్మ కాలనీలో అంబేద్కర్ భవనం పక్కన నివాసం ఉంటున్నా ఇరు కుటుంబాలపై పిచ్చి కుక్క దాడి చేసింది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. నాగిపోగు రామమోహన్ (30) మరో పిల్లాడి పై దాడి చేసి ఇద్దరిని గాయపరిచింది. ఈ మధ్య కాలంలో బద్వేల్ లో పిచ్చి కుక్కల వీధి కుక్కలగుంపు ఎక్కువగా ఉంది. మున్సిపాలిటీ సిబ్బంది వాటిని అదుపు కూడా వాళ్ళకు సాధ్యం కాలేదు. ఈ వీది కుక్కల విషయంలో సుప్రీం కోర్టు కూడా కలుగచేసుకున్నా ఫలితం లేకపోయింది. పిచ్చి కుక్కల దాడిలో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి పట్టణ ప్రజలను కాపాడాలని మునిసిపాలిటీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పులివెందులలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పులివెందుల : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా 02.09.2025 వ తేదీ మంగళవారం ఉదయం 06:30 నిమిషాలకు స్థానిక భాకరాపురంలోని ఆడిటోరియం నందు వైఎస్ కుటుంబ సభ్యుల మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించడానికి కార్యకర్తలు విచ్చేయాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులకు కార్యకర్తలు అభిమానులు,కుల సంఘాల, అనుబంధ సంఘాల వారు మరియు పులివెందుల ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని విజవంతం చేయాలని వైయస్ మనోహర్ రెడ్డి కోరారు.

గణేష్ నిమజ్జనంలో అపశృతి

అంగళ్లు చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం, కురబలకోట మండలంలోని అంగళ్లు కు సమీపంలోని ఓ చెరువులో రాత్రి గణేష్ నిమజ్జనానికి వెళ్లి ఓ గుర్తు తెలియని యువకుడు నీట మునిగి చనిపోవడాన్ని స్థానికులు ఆదివారం ఉదయం గుర్తించారు. ఇందుకు సంబంధించి వివరాలు.. సుమారు 35 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి అంగళ్లు కు సమీపంలోని ఓ చెరువుకు అంగళ్లు కు చెందిన గణేష్ నిమజ్జనం జరుగుతుంటే వెళ్ళాడు. నీట మునిగి చనిపోవడం తో పోలీసులు ఘటన స్థలం వద్దకు చేరుకుని స్థానికుల సాయంతో మృతదేహం వెలికి తీశారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడు పుంగనూరు కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. పోలీసులు వివరాలను వెల్లడించాల్సి ఉంది.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది: ఎమ్మెల్యే నల్లారి

విశాలాంధ్ర-కలికిరి: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదప్రజల పట్ల వరం లాంటిదని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. కలికిరి మండలం నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ రకాల ప్రమాదాలు, అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్య శాలల్లో చికిత్స పొంది, ఎమ్మెల్యే సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకొన్న వారి కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎందరో నిరుపేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహ కారంతో ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందనిఅన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అంటే ఏమిటో తెలియని పరిస్థితి ఉండేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు .ప్రభుత్వం అందించే సహాయాన్ని పొంది ఆరోగ్యాన్ని భద్రంగా కాపాడు కోవాలని,అలాగే ప్రభుత్వానికి అండగా నిలవాలని సూచించారు. అర్హులైన ఎనిమిది మంది కుటుంబ సభ్యులకు 10.లక్షల 50.వేల 307 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు డిమాండ్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణములో దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు, వైకల్య శాతం తగ్గింపు మరియు ఉచిత బస్సు పాసులకై దివ్యాంగుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం రఫీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వీరశేఖర్ సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి బాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ ..కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత దివ్యాంగుల పెన్షన్లు పెంచడం సంతోషం కానీ అదే పింఛన్లు భారంగా భావించి రాష్ట్రములో లక్ష మందికి పైగా వికలాంగులను తొలగించడం బాధాకరంగా ఉందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు, కాళ్ళు అవయవాలు లేని దివ్యాంగుల పెన్షన్లను తొలగించడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు , బద్వేల్ ఏరియా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ రమణ, బద్వేల్ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్ సిపిఐ నాయకులు పి వెంకటరమణ, పొంగూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం తదనం తరం దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చింతకుంట రఫీ, నాగూర్, కేశవయ్య, రమణయ్య, బాబు, సభ్యులను సిపిఐలోకి కండువాతో ఆహ్వానించడం జరిగింది.

మండలంలో యూరియా పంపిణీ

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ శాఖ అధికారి జాఫర్ తెలిపారు ఆదివారం మండలంలోని మూగవాడి లో యూరియా పంపిణీ చేసినట్లు చెప్పారు. మూగవాడి గ్రామానికి 300 యూరియా బ్యాగులు కేటాయించడం అలాగే మండలంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా 4000 బస్తాల యూరియా ఆగస్టు నెలలో పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ డీలర్ల ద్వారా 1375 బస్తాల యూరియా పంపిణీ జరిగిందని పేర్కొన్నారు. యూరియా సరఫరా జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం యూరియా సరఫరాకు అన్ని విధాల చర్యలు తీసుకుం టుందని చెప్పారు. అంతేకాకుండా ప్రైవేట్ డీలర్ల ద్వారా 1375 బస్తాలు పంపిణీ జరిగిందని మండల వ్యాప్తంగా 5375 బస్తాలు రైతులకు అందించినట్లు చెప్పారు .

ఐజేయూ సభ్యులుగా ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:ఇండియన్ జర్నలిస్ట్ యూని యన్ (ఐజేయూ)లో అన్నమయ్య జిల్లాకు చోటు లభించింది. ఏపీయూడ బ్ల్యూజె రాష్ట్ర కమిటీ అన్నమ య్యకు అవకాశం కల్పిస్తూ నిర్ణయించింది. ఐజేయూ మెంబర్లు కోసం జిల్లా కమిటీ సాక్షి ప్రతినిధి ఎం.ప్రభాకర్ రెడ్డిని సిఫార్సు చేసిన ప్రతిపా దనలు అంగీకరిస్తూ రాష్ట్ర కమిటీ ఆమోదించి, అధికారికంగా నిర్ణయిం చినట్లు ఏపీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, వంశీధర్ లు తెలిపారు. ప్రభాకర్ రెడ్డి ఎంపిక పట్ల జిల్లా గౌరవాధ్యక్షులు కృష్ణయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, ఈశ్వర్, రాష్ట్ర సమితి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రామచంద్రయ్య, వెంకటేష్, జిల్లాకు చెందిన జర్నలిస్ట్ లు హర్షం వ్యక్తం చేశారు.

కడప బెంగళూరు రైల్వే పనులు పూర్తి చేయాలి

రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు రాజశేఖర్ రాజు

విశాలాంధ్ర - వీరబల్లి : కడప బెంగళూరు రైల్వే మార్గం పూర్తి చేయాలని ఫార్మర్స్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ఆర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప బెంగళూరు రైల్వే మార్గం పనులు ప్రారంభానికి కేంద్ర ప్రభుత్వం 960 కోట్ల రూపాయలు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం ఎంతో ఉందని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు కడప బెంగళూరు రైల్వే లైనుకు 2025 -26 సంవత్సరానికి బడ్జెట్లో 960 కోట్లు కేటాయించినందుకు రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్ లోకసభలో పేర్కొన్నారు ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 21 కిలోమీటర్లు పెండ్లిమర్రి వరకు పూర్తయిందని తుది అనంతరం గతంలో వైసీపీ ప్రభుత్వం పనులు ఆపేశారని కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ 2024లో ఎన్డీఏ ప్రభుత్వాలు రావడంతో రాయలసీమ రైతులలో పారిశ్రామిక వ్యర్ధలు లో ఈ ప్రాజెక్టుపై ఆశలు చిగురించాయి అని కడప బెంగళూరు మొదటి ఫేసులో కడప నుంచి పెళ్లి మర్రి వరకు 21 కిలోమీటర్ నుంచి మదనపల్లి వరకు 23 కిలోమీటర్ల రైల్వే లైన్ ఉన్నదని ఉద్యాన పంటలకు నిలయమైన కడప అన్నమయ్య జిల్లాలో ఈ ప్రాంతాల రైతుల కోరిక మేరకు ఎన్డీఏ ప్రభుత్వాలు కడప బెంగళూరు రైలు ప్రాజెక్టును పూర్తి చేస్తా యని ఆశిస్తున్నారు దీనికి పూర్తి సహాయ సహకారాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో 2026 సంవత్సరానికి పూర్తి చేస్తారని ప్రజలు ఎంతో ఆశిస్తున్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలి

'అప్స' రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్స) రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు కోరారు. ఆదివారం చలమారెడ్డి పల్లెలోని హిల్స్ వ్యాలీ హోటల్లో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం అప్స ఏర్పాటు చేశామని తెలిపారు. అనేక సమస్యలను పోరాడి సాధించుకున్నామని చెప్పారు. మరిన్ని సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సలహాదారు సుందర రావు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం సర్కులర్ విడుదల చేసిందని సొంత వాహనాలు, టూరిస్ట్ వాహనాల కాల పరిమితిని 15 నుంచి 20 సంవత్సరాలకు పెంచారని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లో వాహనాలకు ఇదే స్థాయిలో కాల పరిమితి పెంచాలని చెప్పారు. గ్రీన్ టాక్స్ తగ్గింపు పై ఆర్డినెన్స్ ఇచ్చారు కానీ ఉత్తర్వులు ఇవ్వలేదని పేర్కొన్నారు. విద్యుత్ కేటగిరీని 2 నుంచి 7కు మార్చాలని కోరారు. క్రీడా మైదానాలను ప్రభుత్వ స్థలాల్లో అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. 8 సంవత్సరాలుగా ఉన్న రెన్యువల్ గడువును 10 సంవత్సరాలకు పెంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీ ఎన్నిక సమావేశం అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ రెడ్డి, కోశాధికారిగా సంజీవరావు ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ పి భాస్కరరావు, గౌరవ సలహాదారులు జనార్ధన రావు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తేజస్విని, వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

మిట్స్‌లో కమ్యూనికేషన్,సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఫారిన్ లాంగ్వేజెస్ వారు బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లావణ్య రావ్ మరియు సౌమ్యజిత్ చౌదరి, మేనేజింగ్ డైరెక్టర్, స్కిల్ జిమ్ ఓ.పి.సి ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ పాల్గొన్నారు. కార్యక్రమం లో సౌమ్యజిత్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో "పటిమ" మాత్రమే కాకుండా "ఖచ్చితత్వం" పై దృష్టి పెట్టాలని, అందుకోసం వారు ఓర్పుతో "ఇంగ్లీష్ లాంగ్వేజ్ లెర్నింగ్" పై శ్రమించాలని అన్నారు. ప్రతిదీ ఇష్టం తో చదవాలని, అలా చదివితే ఏదైనా సాధించ వచ్చని అన్నారు. ప్రస్తుతం ప్రతి విద్యార్థి కూడా ప్రపంచ దేశాలలో ఎక్కడైనా ఉద్యోగం సంపాదించే స్థాయికి ఎదిగాలని, అదే స్థాయిలో అనేక ఇతర దేశాల బాషల పై పట్టు సాధించేలా ఉండాలని ఆయన అన్నారు. జర్మన్, ఫ్రెంచ్, జపనీస్ మరియు స్పానిష్ వంటి విదేశీ భాషలను నేర్చుకోవడం వల్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగడమే కాకుండా ప్రపంచ పరిశ్రమలు, ఉన్నత విద్య, పరిశోధన మరియు అంతర్జాతీయ సహకారాలలో విస్తారమైన కెరీర్ అవకాశాలు కూడా లభిస్తాయని ఆయన చెప్పారు. బహుళజాతి కంపెనీలలోని ఇంజనీర్లకు విదేశీ భాషలలో ప్రావీణ్యం ఒక ముఖ్యమైన ఆస్తిగా మారుతోందని, ఇది విభిన్న సాంస్కృతిక మరియు వృత్తిపరమైన వాతావరణాలలో సమర్ధవంతంగా పనిచేయడానికి వారికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు తమ సాంకేతిక విద్యతో పాటు విదేశీ భాషా నైపుణ్యాలను సంపాదించడానికి ప్రేరేపించింది, తద్వారా వారి ఉపాధి సామర్థ్యాన్ని బలోపేతం చేసింది మరియు ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో పోటీ పడటానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని అన్నారు ప్రతి విద్యార్థి కళాశాలలో చేరిన మొదటి సంవత్సరం నుంచే కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై అభివృద్ధి సాధించాలని అన్నారు. విద్యార్థులు పరిశోధనల వైపు ప్రోత్సహించి, జర్నల్స్ ప్రచురణకు తోడ్పడాలని, దీనికి సంబంధించిన అంశాలను ఈ సదస్సులో విద్యార్థులకు స్కిల్స్ అందజేసేలా మిట్స్ కలశాలలోని ఇంగ్లీష్ %ఆ% ఫారిన్ లాంగ్వేజెస్ కృషిచేస్తున్న వీరిని అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ అతహర్ సమీనా, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమే

విశాలాంధ్ర- రామాపురం: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని రామాపురం మండలం విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు జయచంద్రు లు తెలిపారు. మండలంలోని కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ కడవకూటి వాండ్ల పల్లి ప్రాథమిక పాఠశాలలో ఆదివారం పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుడు భుక్యే శ్రీరాములు నాయక్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు శ్రీరాముల నాయక్ విధి నిర్వహణలో సమయాన్ని పాటిస్తూ పిల్లలకు మంచి విద్యాబోధన అందించారని అన్నారు. ఈయన పదవి కాలం అంతయు ఎలాంటి రీమార్క్ లేకుండా పిల్లలకు చక్కటి చదువును అందించాలని వారు కొనియాడారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులకు రామకృష్ణుడు జయ చంద్రాలకు రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుడు శ్రీరాములు నాయక్ గ్రామస్తులు వారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ సిటీ రామసుబ్బయ్య రెడ్డయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు

ప్రజల సమస్యలతోపాటు ఆరోగ్యం కూడా ముఖ్యమే

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తూ ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా తనకు ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తిస్తూ మరో ప్రక్క ప్రజాసేవలో తనదైన రీతిలో సేవా మార్గాన్ని ఎంచుకున్నారు ఎస్.ఇర్ఫాన్ బాష. ఒక ప్రక్క నాయకునిగా ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తూనే మరో ప్రక్క ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఇప్పటికే పలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేయించిన ఇర్ఫాన్ బాష తాజాగా ఆదివారం ఉదయం ప్రొద్దుటూరు నియోజికవర్గ పరిధిలోని రాజుపాళెం మండలం వెలవలి గ్రామంలోని పాత సచివాలయం నందు హోలిస్టిక్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటుచేశారు. ఈ క్యాంప్ నందు ఉచితంగా మధుమేహం, రక్తపోటు తదితర పరీక్షలతో పాటు దీర్ఘకాలికంగా పలు వ్యాధులు, సమస్యలతో బాధపడుతున్న వారికి సలహాలు, సూచనలను డాక్టర్లు ఇచ్చారు. ఇందులో భాగంగానే గ్రామ వాసులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ ప్రజల సమస్యలే కాదు ప్రజల ఆరోగ్యం కూడ తనకు ముఖ్యమని, ఇలాంటి మెడికల్ క్యాంపులు గ్రామాలలో ఏర్పాటుచేయడం వలన ప్రొద్దుటూరుకు వైద్య పరీక్షల నిమిత్తం రాలేకపోతున్న పేద ప్రజలకు తోడ్పాటు అందించడమే కాకుండా దీర్ఘకాలికంగా వారిని బాధ పెడుతున్న ఆరోగ్య సమస్యలకు డాక్టర్లచే సూచనలు, సలహాలు ఇప్పించడం వలన అవిస్థితి నుండి వారిని కాపాడిన వారం అవుతామని ఆయన అభిప్రాయ పడ్డారు. గ్రామ ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి ఉచిత మెడికల్ క్యాంప్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

గురువు ఉత్తమ సమాజ నిర్మాత: ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర -మదనపల్లె: గురువు ఉత్తమ సమాజ నిర్మాత అని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న కన్నెమడుగు నాగరాజ పదవీ విరమణ కార్యక్రమం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ గురువు అంటే చీకటిని పారద్రోలి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపే వారన్నారు. గురువు కు నాగరాజ నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈయన సుమారు 36 ఏళ్ల సర్వీసులో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేశారన్నారు. నాగరాజును ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నాగరాజ సేవతో అందరి వాడుగా గుర్తింపు పొందడం చాలా గొప్ప విషయం అన్నారు. శేష జీవితం సుఖంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అంతకు మునుపు మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ నాగరాజ చాలా ఉత్తమ గురువు అని, నేటి గురువులకు ఆదర్శం అన్నారు. 36ఏళ్ల సర్వీసులో ఎలాంటి రీమార్కులు లేకుండా ఉద్యోగం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. నాగరాజ ఎపుడూ విద్యార్థులకు బాగా బోధన చేయాలనీ తపన పడేవారన్నారు. సమాజంలో గురువు చాలా గొప్ప వ్యక్తి అని అలాంటి కోవలో నాగరాజ ముందు వరుసలో ఉంటారన్నారు. నాగరాజ సేవకు మారు పేరు అన్నారు. అందుకే అందరివాడుగా గుర్తింపు పొందాడన్నారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం ఈయన చాలా పోరాటాలు చేశారని గుర్తు చేసారు. ఈయన శేష జీవితం సుఖంగా ఉండాలనీ కొరుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు గాజుల నాగేశ్వర రావు, గంటా మోహన్, ఆర్వీ రమణ, మధు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం మహోద్యమం

వీసీకే, బాస్ ప్రతినిధుల సమావేశంలో తీర్మానం

విశాలాంధ్ర-మదనపల్లె: సరళీకరణ, ప్రైవేటీకరణ వల్ల 90 శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రైవేట్ రంగోలోకి వెళ్ళిపోయిన నేపథ్యంలో, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటంలా మహోద్యమం చేపట్టనున్నట్లు, విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో "ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల" ఆవశ్యకతపై, అవగాహన - ఉద్యమ కార్యాచరణ అన్న అంశంపై, వీసీకే పార్టీ - భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సంయుక్తంగా సమావేశం నిర్వహించాయి. బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి పీటీయం శివప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈసదస్సులో మెజార్టీ ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు ఈడబ్ల్యూఎస్ ప్రజల భవిష్యత్ ఎజెండాను ప్రకటించి, మరో స్వాతంత్ర పోరాటంలా మహోద్యమాన్ని చేపడతామని తెలిపారు. ఈసమావేశంలో బాస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉలగనాధన్ గణపతి, కేంద్ర కమిటీ సభ్యుడు కె.వి. రమణలతోపాటు వీసీకే, బాస్ రాష్ట్ర నేతలు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ తోపాటు అన్నమయ్య, చిత్తూరు జిల్లాల ప్రతినిధులు వినోద్ కుమార్, సింగన్న, సొన్నికంటి రెడ్డెప్ప, తలారి కృష్ణ, వై. గంగాధర్, శ్రీనివాసులు, జి.వి. రమణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండుగ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరూ వినాయక చవితి సందర్భంగా ఎంతో భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకుంటారని 22 వ డివిజన్ ఇంచార్జ్ ఈటె రామచంద్రయ్య అన్నారు. ఆదివారం 22వ డివిజన్ లో ఏర్పాటుచేసిన వినాయకుడిని నిమజ్జనం సందర్భంగా మారుతి నగర్ లోని యూత్ అందరూ కలిసి సంబరాలు జరుపుకు న్నారు. కులాలు మతాలకు అతీతంగా ఈ పండుగ ఉత్సవాలలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. వినాయక 5 రోజులు మారుతి నగర్ లో భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించారని తెలిపారు. ఇలానే ప్రతి సంవత్సరం మా వీధి నందు వినాయకుని పండగ జరుపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 22 వ డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.

శ్రీరాములు మృతికి వికాస్ విద్యాసంస్థల అధినేత

సుభాన్ భాష, డాక్టర్ సోహెల్ నివాళులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీ కౌన్సిలర్ శ్రీరాములు అనారోగ్యం బాధపడుతూ ఆదివారం నాడు మృతి చెందిన మాజీ కౌన్సిలర్ శ్రీరాములు భౌతికయని సందర్శించి నివాళు లర్పించి న.వికాస్ విద్యా సంసల అధినేత సుభాన్ భాష, డాక్టర్ సోహెల్, ఈ సందర్భంగా సుభాన్ భాష, డాక్టర్ సోహెల్ మాట్లాడుతూ స్నేహశీలి, మృదు స్వభావి, పెద్దలు అన్న సమానులు అయినటువంటి శ్రీరాములు మృతి కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు 1994 1999లలో రెండుసార్లు కడప మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికై ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని అజాతశత్రువుగా అందరిని మన్ననలు పొందారని తాను ఓ మంచి మిత్రుని కోల్పోయానని ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా జై భీమ్ మాల మహాసేన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో స్థానిక మాల మహాసేన కార్యాలయంలో మాలల ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశం లో జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ ప్రధాన కార్యదర్శి చైతల్య లు తెలుపుతూ మాల లు ఐక్యత గా రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని అంబేద్కర్ భావ జాలం ప్రతి ఒక్కరికి తెలియజేయాలని మాలలంతా ఐక్యంగా అధికారం ఛేజిక్కించుకోవడానికి ప్రతి డివిజన్ స్థాయి లో గ్రామ స్థాయి లో కమిటీ లు వేశామని మాల లకు ఏ సమస్య వచ్చిన మాల మహాసేన అండగా ఉంటుంది అని త్వరలో మాల ల గర్జన ఏర్పాటు చేయనున్నామని ఇందులో ప్రతి మాల సోదరుడు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కె. బాబు, జాషువా, లారెన్స్, లెనిన్ ప్రసాద్, చంద్ర, ఇరగయ్య, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛను అమలు చేయాలని ఎస్టీయూ డిమాండ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : 2004 వ సంవత్సరం లో దేశ వ్యాప్తంగా సరళీకృత ఆర్థిక విధానాల పేరుతో కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా వ్యవహరిస్తూ గత 20 సంవత్సరాలుగా వర్తమాన ఉద్యోగ,ఉపాధ్యాయులను పిఎఫ్ ఆర్ డి అనే ఊబిలోనికి నెట్టివేసి చోద్యం చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సిపిఎస్ ,జిపిఎస్ ,యుపిఎస్ లాంటి కొత్త పింఛన్ పథకాలను రద్దుచేసి పాత పింఛన్ పథకం అమలు చేయాలని యస్ టియు సిపి యస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు

సమస్యలు ఆలకించిన భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: జమ్మలమడుగు మండలం స్వగ్రామం దేవగుడికి వచ్చిన ఎన్డీఏ కూటమి శ్రేణుల సమస్యలను నియోజకవర్గ తెదేప బాధ్యులు సి. భూపేష్ రెడ్డి ఆలకించారు. కొందరు తమ వ్యక్తిగత సమస్యలను భూపేష్ వద్ద ప్రస్తావించగా, మరికొందరు గ్రామ, వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువనేత దృష్టికి తెచ్చారు. వాటిని సావధానంగా ఆలకించిన భూపేష్ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వైవీయూ అధ్యాపకురాలికి డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం ఎంసీఏ విభాగంలో కం ప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలిగా పనిచేస్తు న్న సిద్ధవటం శివజ్యోతికి కర్నూలు రాయల సీమ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. తిరుపతి ఎస్వీయూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యు లు డాక్టర్ రామమోహన్‌రెడ్డి పర్యవేక్షణలో 'జనరేషన్ ఆఫ్ ర్యాండమ్ ఫీల్డ్స్ ఫార్ ఇమే జ్ ఎన్ హాన్స్ మెంట్ అండ్ సెగ్మెంటేషన్' అన్న అంశంపై ఈమె చేసిన పరిశోధనకు గాను రాయలసీమ విశ్వవిద్యాలయం కం ప్యూటర్ సైన్స్ విభాగంలో ఈమెకు డాక్టరే ట్ ప్రదానం చేశారు. కాగా ఈమె తల్లిదం డ్రులు కడప నగరం పాతకడపకు చెందిన కీ.శే. సూర్యచంద్రారెడ్డి, రమాదేవిల కుమా ర్తె. ఈమె భర్త డాక్టర్ వీరాంజనే యరెడ్డి వైవీయూలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

కవల దూడలకు జన్మనిచ్చిన బర్రె

విశాలాధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని నరసన్నపల్లి గ్రామంలో ఒకే కాన్పులో కవల దూడలకు బర్రె జన్మనిచ్చింది. సన్నిబోయిన నారాయణ అనే రైతుకు చెందిన బర్రె ఆదివారం రెండు దూడలకు జన్మనిచ్చింది. కవల పిల్లలను ప్రసవించడం చూశాం గానీ కవల దూడలను ప్రసవించడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సంఘటనతో గ్రామంలోని రైతులు నారాయణ ఇంటి వద్ద అధిక సంఖ్యలో చూడడానికి వచ్చారు.

కూటమి ప్రభుత్వంలో మహిళ వ్యతిరేక ప్రజా కంటక పాలన సాగుతుంది

- వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కూటమి ప్రభుత్వంలో మహిళా వ్యతిరేక ప్రజాకంటక పాలన సాగుతుందని మహిళలందరినీ కలుపుకొని మహిళలకు రక్షణ కోసం పోరాటం చేస్తామని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళా వ్యతిరేక, ప్రజాకంటక పాలన సాగుతోంది, మహిళలందరినీ కలుపుకుని మహిళలకు రక్షణ కోసం పోరాటం చేస్తున్నామన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో మహిళా పక్షపాత ప్రభుత్వం నడిచిందన్నారు. అన్ని విధాలా మహిళలకు న్యాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జగన్ కంటే ఎక్కువ మేలు చేస్తానని అధికారంలోకి వచి చేతులు ఎత్తేశారు. కూటమి ప్రభుత్వం ఇచిన హామీలు తుంగలో తొక్కారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ చెప్పుకుంటున్నారు. మహిళలకు 1500 ఇచ్చావా...? స్త్రీ శక్తి అన్నారు..5 బస్సులకే పరిమితం చేసారన్నారు. నిరుద్యోగ భృతి ఎక్కడ..? రైతులకు అన్నదాత సుఖీభవ పేరుతో టోపీ పెట్టాడన్నారు. వికలాంగుల పింఛన్లు కోత కోయడానికి కూడా ఈ ప్రభుత్వం వెనుకాడలేదని మండిపడ్డారు. తల్లికి వందనం మొదటి ఏడాది ఎగ్గొట్టి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని ఎలా అనగలుగుతున్నారు..? ఏ ఒక్క మహిళపై చేయి వేసినా అదే వారికి చివరి రోజు అని చంద్రబాబు అన్నాడు. కానీ ఆయన సొంత ఎమ్మెల్యేలే అఘాయిత్యాలకు పాల్పడుతుంటే నోరు మెదపడం లేదన్నారు. మద్యం ఏరులై పారి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఓటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. గంజాయి సాక్షాత్తు హోమ్ మంత్రి నియోజకవర్గంలోనే సాగు అవుతోందన్నారు. చంద్రబాబు ఇంటి పక్కనే డ్రగ్స్ దొరుకుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో బాహుబలి పాలన అని ఇప్పుడు నరబలి చూపిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాయలసీమ జోనల్ ఇన్చార్జి విజయ మనోహర్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి అరుణమ్మ వైఎస్ఆర్సిపి స్టేట్ మహిళ ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, నగర అధ్యక్షురాలు బండి దీప్తి రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మరియులు, జిల్లా, నగర మహిళా కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవతోనే సంతృప్తి

విశాలాంధ్ర-రాయచోటి: సమాజ సేవతోనే సంతృప్తి కలుగుతుందని, ప్రశాంత జీవనం సాగించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న ఎదుటివారిని ఆదుకోవాలనే మంచి మనసు కలిగి ఉండాలని వాటర్ షెడ్ జెఈ నరసింహ రెడీ పేర్కొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారీ సమావేశం రాయచోటి పట్టణంలోని ప్రతిభాజూనియర్ కళాశాల ప్రాంగణంలో అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందీప్, భారతి స్కూల్ కరస్పాండెంట్ లు వెంకట్రామి రెడ్డి, ఆనంద్ రెడ్డి, మానవత సంస్థ తిరుపతి కో చైర్మన్ మాధవయ్య నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత సంస్థ ఒక మొక్కగా పెరిగి రాష్ట్ర వ్యాప్తంగా మహావృక్షం విస్తరిస్తూ ఆపదలలో ఉన్నవారికి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. మానవత సంస్థ స్ఫూర్తి తో సేవా కార్యక్రమాలు చేయడానికి సహాయ సహకారాలు సంపూర్ణంగా అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం అతిథులను మానవత సంస్థ అధ్యక్షులతో పాటు చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ వెంకట్రామి రెడ్డి, సెక్రెటరీ సన్నీ నాయక్ తదితర మానవత కుటుంబ సభ్యులు శాలువాలతో సన్మానించి పూలమాలతో సత్కరించి మానవత మెమెంటోలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వెంకట రమణ, కో చైర్మన్ షకీల్, మాజీ అధ్యక్షులు గండ్లపెంట ఖాదర్ భాష, సుదర్శన్ రెడ్డి, గంగాధర్ నాయుడు, మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో సెప్టెంబర్ నేడు సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈనెల 1న రాజంపేట మండలం బోయనపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు జిల్లా కలెక్టరేట్ కు రావద్దని జిల్లా ఆ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు అర్జీలను మీ కోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు. వారు నమోదు చేసుకున్న అర్జీలు మరియు వాటి యొక్క పరిష్కార స్థితి గురించి సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100కి నేరుగా సంప్రదించగలరని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకరించాలని ప్రిన్సిపల్ శామ్యూల్ డేవిడ్ రాజ్ పూర్వ విద్యార్థులకు, పత్రికా విలేకరుల కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన పూర్వ విద్యార్థులు, పత్రికా విలేకరులతో ఆత్మీయ స మావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ సామ్యూ ల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ తాను, కళాశాల అధ్యాపకులు డిగ్రీ కాలేజి అభివృద్ధికి తమ శాయశక్తుల కృషి చేస్తున్నామన్నారు. గత ఏడాది బదిలీపై తాను ఇక్కడికి వచ్చినప్పటి నుండి కళాశాల అధ్యాపకులతో, పూర్వ విద్యార్థుల సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గతంలో న్యాక్

"సి"గ్రేడ్ లో ఉన్న కళాశాల ప్రస్తుతం"బి"గ్రేడ్ సాధించిందన్నారు. రాబోయే రోజులలో కళాశాలను "ఏ" గ్రేడ్" సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, పూర్వ విద్యార్థులు అచ్యుతరామయ్య, రామకృష్ణారెడ్డి, మంజునాథ సుధాకర్, నరసింహ, కళాశాల అధ్యాపకులు సులోచన, వెంకటరావు, యంబడి ఈశ్వర్, రవి పాల్గొన్నారు.